## రహదారికి పచ్చల హారం



రహదారికి ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లు

ధర్మపురి మండలం జైన-కొసునూర్‌పల్లి రహదారికి ఇరువైపులా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2021 సంవత్సరంలో హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు ప్రస్తుతం ఏపుగా పెరిగాయి. రహదారి వెంట వచ్చిపోయే వారికి నీడతో పాటు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. -ధర్మపురి, జూన్ 3



సురేందర్‌రావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి రాజేశంగౌడ్

## జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడికి పరామర్శ

మేడిపల్లి, జూన్ 3: భీమారం మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన జగిత్యాల జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు తండ్రి సురేందర్‌రావు ఇటీవల మృతి చెందాడు. కాగా, హరిచరణ్‌రావును మంగళవారం మాజీ మంత్రి రాజేశంగౌడ్ పరామర్శించారు. సురేందర్‌రావు చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అలాగే, హరిచరణ్‌రావును జగిత్యాల రూరల్ మాజీ ఎంపీపీ రాజు, వ్యాపారవేత్త గుడాల రాజేశంగౌడ్, గంగిపెల్లి శేఖర్ పరామర్శించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



సారంగాపూర్: మాట్లాడుతున్న ఎంపీడీవో గంగాధర్

సారంగాపూర్, జూన్ 3: గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో చౌడారపు గంగాధర వైద్య సిబ్బందిని ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆయన పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలో ఇంటింటికీ వెళ్లి ఇంటి పరిసరాల్లో నీరు నిలిచి ఉండకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీవో సలీం, ఏఈ చందన కృష్ణ, మండల వైద్యాధికారి రాధ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లత, సీహెచ్‌వో కుద్దూస్, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్, జూన్ 3: వర్షాకాలం నేపథ్యంలో సీజన్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపీడీవో వోదెల రామకృష్ణ సూచించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఆయన వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో గ్రామస్థాయి కమిటీ సభ్యులు సీజనల్ వ్యాధుల పట్ల తగిన జాగ్రత్తలు గ్రామస్తులకు సూచించాలన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే పాటించాలని, నిత్యం పారిశుధ్య పనులు చేపట్టి, తడి, పొడి చెత్తను సేకరించి డంప్ యార్డుకు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సమీన తబస్సుం, ఎంపీవో కృపాకర్, హెల్త్ సూపర్‌వైజర్ ధనుంజయ్, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే సదస్సులు



తహసీల్దార్‌ను దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ సత్యప్రసాద్

ఇబ్రహీంపట్నం, జూన్ 3: భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి సదస్సులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని ఫకీర్‌కొండాపూర్, ఎర్రాపూర్ గ్రామాల్లో మంగళవారం అధికారులు భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఫకీర్‌కొండాపూర్‌లో భూ భారతి రెవెన్యూ సదస్సును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు భూ సమస్యలపై దరఖాస్తు చేసుకోవాలని, సమస్యను పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాగా, ఫకీర్‌కొండాపూర్‌లో 69, ఎర్రాపూర్‌లో 19 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ వరప్రసాద్ తెలిపారు. ఆర్డీవో శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల నుంచి దరఖాస్తుల వెల్లువ

కోరుట్ల రూరల్/మేడిపల్లి/కథలాపూర్/జగిత్యాల రూరల్/కొడిమ్యాల/సారంగాపూర్/మల్యాల/పెగడపల్లి/వెల్గటూర్/మల్లాపూర్, జూన్ 3: జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో మంగళవారం అధికారులు భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. భూ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కాగా, కోరుట్ల మండలం నాగులపేటలో నిర్వహించిన సదస్సులో అదనపు కలెక్టర్ బీఎస్ లత హాజరై భూ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. సంగెంలో 27, నాగులపేటలో 30 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ కృష్ణచైతన్య తెలిపారు. ఆర్డీవో జీవాకర్‌రెడ్డి, నాయబ్ తహసీల్దార్ ఫారూక్ పాల్గొన్నారు. మేడిపల్లి మండలం వల్లంపల్లిలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, కోరుట్ల ఆర్డీవో జివాకర్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ ఆనంద్‌కుమార్, తహసీల్దార్ మునీందర్ పాల్గొన్నారు. కథలాపూర్ మండలం ఊట్‌పల్లిలో 32, పెగ్గెర్లలో 49 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ వినోద్ తెలిపారు. జగిత్యాల రూరల్ మండలం చలిగల్‌లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు. పెగడపల్లి మండలం నర్సింహునిపేటలో 13, దేవికొండలో 21 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ రవీందర్ పేర్కొన్నారు. వెల్గటూర్ మండలం ముక్కట్రావుపేటలో 6, శాఖాపూర్‌లో 21 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ శేఖర్ తెలిపారు. ఎండపల్లి మండలం సూరారంలో 11 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ అనిల్ తెలిపారు.

## రేషన్ బియ్యం కోసం పడిగాపులు



37వ వార్డులో రేషన్ దుకాణం ఎదుట బియ్యం కోసం రాత్రి 8 గంటల ప్రాంతంలో సంచులు లైన్లో పెట్టి నిరీక్షిస్తున్న లబ్ధిదారులు

జగిత్యాల రూరల్, జూన్ 3: రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేస్తుండగా సర్వర్‌లో తలెత్తిన లోపంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గంటలో కేవలం ఇద్దరు, ముగ్గురికి మాత్రమే బియ్యం పంపిణీ జరుగుతున్నది. దీంతో ప్రజలు గంటల తరబడి లైన్‌లో వేచిచూడాల్సి వస్తున్నది. జగిత్యాల పట్టణంలోని 37వ వార్డు (కృష్ణానగర్)లో గల రేషన్ దుకాణంలో మొత్తం బియ్యం నిల్వ చేయగా, కొన్ని బస్తాలు పక్కనే మరో షెటర్ అద్దెకు తీసుకొని డీలర్ నిల్వ చేశారు. కాగా, మంగళవారం సాయంత్రం లబ్ధిదారులకు అద్దెకు తీసుకున్న షెటర్‌లో బియ్యం పంపిణీ చేశారు. అక్కడ స్టాక్ అయిపోవడంతో కొంతమందికి రేషన్ దుకాణంలోనే పంపిణీ చేస్తామని సదరు డీలర్ చెప్పడంతో రాత్రి 8 గంటల ప్రాంతంలో లబ్ధిదారులు క్యూలైన్లో సంచులు పెట్టి డీలర్ కోసం వేసి చూశారు. 8 గంటల తర్వాత డీలర్ వచ్చి బియ్యం పంపిణీ చేశారు.

## అభివృద్ధి పనులు ప్రారంభం

జగిత్యాల రూరల్, జూన్ 3: జగిత్యాల అభివృద్ధికి అత్యధిక నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని 2, 18, 17వ వార్డుల్లో మంగళవారం ఆయన పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అలాగే రైజింగ్ తెలంగాణ-2047 కార్యక్రమంలో భాగంగా చేపట్టిన 100 రోజుల పట్టణ ప్రణాళిక అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ మాట్లాడుతూ, పట్టణంలో రోడ్డు ఎక్కడ వెడల్పు ఉంటే అక్కడ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. పట్టణ నలువైపులా మార్కెట్లను అభివృద్ధి చేశామన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

మల్యాల, జూన్ 3: మండలంలోని తాటిపల్లిలో గల తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మానస మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరానికి గానూ సంస్కృతం, హిందీ, ఇంగ్లిష్, గణితం, బయోలాజీ, బాటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుల వారీగా అతిథి అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వారు వెబ్‌సైట్ principal.tsrs.thatipally@gmail.comలో ఈనెల 10వ తేదీలోగా బయోడేటాతో పాటు అర్హత, అనుభవం ఉన్న పత్రాలను జతపరిచి మెయిల్ చేయాలన్నారు. అభ్యర్థులను డెమో ప్రక్రియ ఆధారంగా ఎంపిక చేస్తామని తెలిపారు. వివరాలకు సెల్ నంబర్ 98665 59701లో సంప్రదించాలని కోరారు.

## బడిబాట విజయవంతం చేయాలి



పురస్కారాలు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు

జగిత్యాల టౌన్, జూన్ 3: బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నల్గొండ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్‌రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్‌లో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో మంగళవారం పదో తరగతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల పరిరక్షణ బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. ఈ సంవత్సరం బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల సంఖ్య పెంచాలన్నారు. విద్యార్థులకు గుణాత్మక విద్యనందించి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కల్పించాలన్నారు. త్వరలోనే మండల విద్యాధికారి పోస్టులు భర్తీ చేస్తామన్నారు. ప్రతీ జిల్లా కేంద్రంలో డైట్ కళాశాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ సందర్భంగా 20 మంది మండల టాపర్లను సన్మానించారు. వందశాతం ఉత్తీర్ణత సాధించిన 153 పాఠశాలల ప్రధానోపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్‌రెడ్డి, జిల్లా విద్యాధికారి రాము, వీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాళ్ల అమర్నాథ్‌రెడ్డి, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, మండల జిల్లా బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ

మల్యాల, జూన్ 3: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానంలో మంగళవారం వేకువజాము నుంచే భక్తుల రద్దీ నెలకొంది. ఆలయ ఈవో శ్రీకాంతరావు భక్తుల రద్దీని గమనిస్తూ సిబ్బందికి సూచనలు జారీ చేస్తూ ప్రధాన ఆలయంలో స్వామివారి దర్శనం సజావుగా జరిగేలా క్యూలైన్లను క్రమబద్ధీకరించారు. కాగా, ఆలయానికి వచ్చే ఘాట్‌రోడ్ మార్గం, నాచుపల్లిలోని జేఎన్టీయూ కళాశాల వరకు భక్తుల వాహనాలతో నిండగా, మల్యాల ఎస్ఐ నరేశ్‌కుమార్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్ జామ్ కాకుండా రోడ్డుకు ఇరువైపులా వాహనాలు పార్కింగ్ చేయించారు. వివిధ సేవల టికెట్ల ద్వారా ఆలయానికి రూ. 12 లక్షల ఆదాయం సమకూరినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు సునీల్, చంద్రశేఖర్, ఆలయ ఇన్‌స్పెక్టర్ చెక్కిళ్ల అశోక్, కూరగాయల రాములు, ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



మురుగు కాలువను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ బీఎస్ లత

కోరుట్ల, జూన్ 3: మున్సిపాలిటీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ ప్రత్యేకాధికారి, అదనపు కలెక్టర్ బీఎస్ లత సూచించారు. పట్టణంలోని అయ్యప్ప గుట్ట కాలనీలో మంచినీటి ఫిల్టర్ బెడ్, సర్వర్‌నగర్‌లోని నాలాను మంగళవారం ఆమె మున్సిపల్ కమిషనర్ మారుతీప్రసాద్‌తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వంద రోజుల కార్యాచరణను అమలు చేసేందుకు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, అశోక్, ఎన్విరాన్మెంటల్ ఏఈ మహేశ్, మెప్మా టీఎంసీ శ్రీరామ్‌గౌడ్, సీఈవోలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అటవీ భూములు ఆక్రమిస్తే చర్యలు

సారంగాపూర్, జూన్ 3: అటవీ భూములు ఆక్రమించి సాగు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ ధర్మపురి రేంజర్ శ్రీనాథ్ పేర్కొన్నారు. బీర్‌పూర్ మండలం రంగసాగర్ గ్రామ శివారులో కొంతమంది అటవీ భూమిని ఆక్రమించుకుని సాగు చేస్తుండగా అటవీ అధికారులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. మరో వ్యక్తి అటవీ భూమిలో షెడ్డు ఏర్పాటు చేసుకోగా తొలగించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ రేంజర్ శ్రీనాథ్ మాట్లాడుతూ, అటవీ భూములను సాగు చేసినా, చదును చేసినా చర్యలు తీసుకుంటామని, వాహనాలను కూడా సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## రైతులకు విత్తనాల పంపిణీ



మల్యాల: రైతులకు విత్తనాలు అందజేస్తున్న శాస్త్రవేత్త సాధ్వి, ఏవో చంద్రదీపక్

జగిత్యాల టౌన్, జూన్ 3: జగిత్యాలలోని పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో మంగళవారం 'నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం' కార్యక్రమాన్ని చేపట్టారు. కాగా, 57 మంది రైతులకు వరి, పెసర విత్తనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త రవి, ఏఈవోలు సురేందర్, మంజుల, నరేందర్, సౌమ్య, రచన, రైతులు పాల్గొన్నారు.

మల్యాల/మల్లాపూర్/మేడిపల్లి/కొడిమ్యాల/గొల్లపల్లి/కథలాపూర్, జూన్ 3: మల్యాల రైతు వేదికలో 45 మంది అభ్యుదయ రైతులకు పొలాస వ్యవసాయ శాస్త్రవేత్త సాధ్వి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండల వ్యవసాయాధికారి చంద్రదీపక్, తక్కళ్లపల్లి సహకార సంఘం అధ్యక్షుడు తొట్ల చంద్రశేఖర్, ఏఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు. మల్లాపూర్‌లోని రైతు వేదికలో రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పొలాస పరిశోధనా స్థానం శాస్త్రవేత్త సౌజన్య, ఏఈవోలు గజానంద్, వైష్ణవి, వినీత, మాజీ జడ్పీటీసీ ఎలాల జలపతిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు. మేడిపల్లి రైతు వేదికలో మేడిపల్లి, భీమారం మండలాలకు చెందిన 57 మంది రైతులకు విత్తనాలను పొలాస వ్యవసాయ శాస్త్రవేత్త రవి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు సురేందర్, మంజుల, నరేందర్, సౌమ్య, రచన పాల్గొన్నారు. కొడిమ్యాల మండలం పూడూర్ రైతు వేదికలో ముగ్గురు రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్, శ్రీలత, శ్యామ్‌ప్రసాద్, మండల మానిటరింగ్ అధికారి ఇందూజ, ఏవో జ్యోతి, సింగిల్ విండో చైర్మన్ బండ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు. గొల్లపల్లి రైతు వేదికలో ముగ్గురు రైతులకు మండల నోడల్ అధికారి సైదా నాయక్, ఏవో కరుణ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు అశ్విని, సంధ్య, శివలీల, వంశీ, గంగాధర్ పాల్గొన్నారు. కథలాపూర్ రైతు వేదికలో 57 మంది రైతులకు శాస్త్రవేత్త పద్మజ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పూండ్ర నారాయణరెడ్డి, వైస్ చైర్‌పర్సన్ పులి శిరీషా, ఏఈవోలు శేఖర్, హరీశ్, సంధ్యారాణి, సుష్మ, మౌనిక పాల్గొన్నారు.

## ప్రైవేట్ రంగంలో ఉద్యోగావకాశాలు

జగిత్యాల రూరల్, జూన్ 3: జగిత్యాలలోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఈనెల 6న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి సత్తమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాలలోని మారుతీ సుజికీ (ఆదర్శ నెక్సా) సంస్థలో రెసిడెంట్ మేనేజర్, సీనియర్ రిలేషన్‌షిప్ మేనేజర్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. డిగ్రీ, బీటెక్, ఎంబీఏ, డిప్లొమా చదివిన వారు అర్హులని, ఇంగ్లిష్ పరిజ్ఞానం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. వేతనం నెలకు రూ. 11 వేలు ఉంటుందని, ఆసక్తి గల వారు ఈనెల 6న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని పేర్కొన్నారు.

## తహసీల్దార్‌కు ఆత్మీయ సత్కారం

ఇబ్రహీంపట్నం, జూన్ 3: మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ వరప్రసాద్‌ను మంగళవారం మండల గౌడ కులస్తులు శాలువాలతో ఆత్మీసత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా నాయకులు చెట్ల చంద్రశేఖర్‌గౌడ్, చర్లపల్లి సత్యనారాయణ గౌడ్ సీనియర్ న్యాయవాది కట్ట నర్సాగౌడ్, నాయకులు సుభాష్, సాయిరాం, ఆంజనేయులు, అశోక్, రాజాగౌడ్, గంగనర్సయ్య, రాంప్రసాద్, నారాయణ, రాజేశ్వర్, రఘు, శంకర్, శ్రీనివాస్, అంజయ్య, రాములు, కిషన్ పాల్గొన్నారు.

## సునీల్ సేవలు మరువలేనివి



సునీల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ధర్మపురి, జూన్ 3: బీఆర్ఎస్ నాయకుడు అక్కనపల్లి సునీల్ పార్టీకి, ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని డీసీఎమ్మెస్ చైర్మన్ డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి కొనియాడారు. పట్టణంలోని కర్నె అక్కపెల్లి కల్యాణ మండపంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం సునీల్‌కు సంతాప సభ ఏర్పాటు చేశారు. సునీల్ చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడారు. సునీల్ ఇటు రాజకీయాల్లోనూ అటు వ్యాపార రంగంలో మంచి పేరు సంపాదించుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఓరుగంటి రమణారావు, బలరామ్‌రెడ్డి, అయ్యోరి రాజేశ్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, నాయకులు ఇందారపు రామన్న, ఎల్లాగౌడ్, సాక శేఖర్, సింహాచలం జగన్, ఆసిఫ్, రాజిరెడ్డి, రాజన్న, రాంచందర్‌రావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి

కోరుట్ల రూరల్, జూన్ 3: నాణ్యమైన విత్తనాలతో పంటలు పండిస్తే అధిక దిగుబడి వస్తుందని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పొలాస శాస్త్రవేత్త పద్మజ పేర్కొన్నారు. కోరుట్ల మండలం ఐలాపూర్ రైతు వేదికలో 'నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం' కార్యక్రమంలో భాగంగా రైతులకు వరి, పెసరు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త పద్మజ మాట్లాడుతూ, రైతులు వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి నాగమణి, ఏఈవోలు నరేశ్, రాఘవేందర్, శ్రీహరి, ఫమీన, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం, జూన్ 3: నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి రాజ్‌కుమార్ రైతులకు సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా అభ్యుదయ రైతులకు వరి, పెసరు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు గోపీ, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఏఈవోలు వినోద్, సాగర్, సాయికృప, రవళి, రైతులు పాల్గొన్నారు.

## కేక్ కట్ చేసి.. అభిమానం చాటి



కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నియోజకవర్గ యువ నేత వొజ్జెల శ్రీనివాస్

మెట్‌పల్లి టౌన్, జూన్ 3: పట్టణంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పుట్టిన రోజు వేడుకలను మంగళవారం బీఆర్ఎస్ నియోజకవర్గ యువ నేత వొజ్జెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలు, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శివచరణ్, దానవీని గంగరాజం, స్వరాజ్, పసునూరి అరుణ్, శేఖర్, కాంత్రి, శ్రీధర్, ప్రవీణ్, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ

ఇబ్రహీంపట్నం, జూన్ 3: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఐలాపూర్ శ్రీకాంత్‌రెడ్డి, జనసమితి నియోజకవర్గ ఇన్‌చార్జి కంతి మోహన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సహకార పరపతి సంఘం తనిఖీ

మెట్‌పల్లి, జూన్ 3: పట్టణంలోని విశాల సహకార పరపతి సంఘాన్ని కలెక్టర్ సత్యప్రసాద్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పంట విస్తీర్ణం ఆధారంగా రైతులకు ఎరువులు అందించాలని సహకార సంఘాల కార్యదర్శులను ఆదేశించారు. ఎరువుల విక్రయాలపై పలు సూచనలు చేశారు. రైతుల ఆధార్ కార్డు, పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలను తీసుకొని ఎరువులు విక్రయించాలని సూచించారు. కలెక్టర్ వెంట సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీనివాస్, సీనియర్ ఇన్‌స్పెక్టర్ నిజాం, మెట్‌పల్లి సహకార సంఘం అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఉన్నారు.

## జగిత్యాల ఎంసీహెచ్‌లో నర్సులు వర్సెస్ నర్సింగ్ సూపరింటెండెంట్

- ఒకరిపై మరొకరు ఫిర్యాదు
- పలువురు జిల్లా ప్రధాన దవాఖానకు బదిలీ

జగిత్యాల అర్బన్, జూన్ 3: జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో నర్సింగ్ సూపరింటెండెంట్‌కు నర్సుల మధ్య వివాదం నెలకొంది. మేల్ నర్సులు నైట్ డ్యూటీ సమయంలో తాగి విధులకు వచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారని నర్సింగ్ సూపరింటెండెంట్ కళావతి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కాగా, నర్సింగ్ సూపరింటెండెంట్ తమను ఇష్టారీతిన దూషిస్తూ, ఇబ్బందులు పెడుతున్నారని మేల్ నర్సులతో పాటు దవాఖానలో విధులు నిర్వహిస్తున్న పలువురు నర్సులు మాతా శిశు సంరక్షణ కేంద్రం సూపరింటెండెంట్ సుమన్‌కు ఫిర్యాదు చేశారు. ఇలా ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోవడంతో ఇరు వర్గాల మధ్య వివాదం ముదిరింది. ఇరువర్గాల ఘర్షణ పూరిత వాతావరణంతో రోగులు ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. దీంతో రంగంలోకి దిగిన ఉన్నతాధికారులు గొడవ సద్దుమణిగేందుకు పలువురు నర్సులను జిల్లా ప్రధాన దవాఖానకు బదిలీ చేశారు. తమను అకారణంగా బదిలీ చేశారంటూ పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. చివరకు ఈ వ్యవహారం జగిత్యాల ఎమ్మెల్యే వద్దకు వెళ్లినట్లు సమాచారం.

## గుండెపోటుతో మున్సిపల్ ఉద్యోగి మృతి



శ్రీధర్ (ఫైల్)

మెట్‌పల్లి టౌన్, జూన్ 3: మెట్‌పల్లి పట్టణంలో నివాసం ఉంటున్న మున్సిపల్ ఉద్యోగి కట్ట హరీశ్ (33) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందాడు. గతేడాది నిర్వహించిన గ్రూప్-4 పరీక్షలో మున్సిపల్ ఉద్యోగం సాధించి, గత డిసెంబర్ 20 నుంచి మెట్‌పల్లి మున్సిపల్‌లో వార్డు ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. హరీశ్ మృతి పట్ల కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మున్సిపల్ కమిషనర్ మోహన్, అధికారులు, సిబ్బంది సంతాపం తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వేదికపై గురువులతో పూర్వ విద్యార్థులు

ఇబ్రహీంపట్నం, జూన్ 3: మండలంలోని వేములకుర్తి జడ్పీ ఉన్నత పాఠశాలలో 2010-11 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేశారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. రోజంతా ఆటపాటలతో గడిపి, సహపంక్తి భోజనాలు చేశారు.

## పాఠ్యపుస్తకాలు పంపిణీ

కథలాపూర్, జూన్ 3: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్య పుస్తకాలను మంగళవారం ఎంఈవో శ్రీనివాస్ పంపిణీ చేశారు. పాఠశాలల వారీగా విద్యార్థుల సంఖ్యను తెలుసుకొని, అందుకు అనుగుణంగా పాఠ్యపుస్తకాలు అందించినట్లు ఆయన తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించాలనే లక్ష్యంతో ముందస్తుగా పాఠశాలలకు పుస్తకాలను సరఫరా చేసినట్లు ఎంఈవో శ్రీనివాస్, సీఆర్‌పీలు పేర్కొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ

గొల్లపల్లి, జూన్ 3: గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లిలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని మంగళవారం ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం, సమాన అవకాశాలు వచ్చేలా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్, వైస్ చైర్మన్ రాజిరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నిషాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## రైతులకు మెరుగైన సేవలందిస్తాం

కథలాపూర్, జూన్ 3: మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు మెరుగైన సేవలందిస్తామని ఏఎంసీ చైర్మన్ పూండ్ర నారాయణరెడ్డి పేర్కొన్నారు. కథలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో మంగళవారం పాలకవర్గ సమావేశం నిర్వహించారు. మార్కెట్ కమిటీ నిధులతో మండలంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ పులి శిరీషా, కార్యదర్శి రమణ, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఎల్వోసీ అందజేత

జగిత్యాల రూరల్, జూన్ 3: పట్టణంలోని 19వ వార్డుకు చెందిన బోగ రాజేశ్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా విషయం స్థానిక నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే నిమ్స్‌లో చికిత్స కోసం రూ. 2.50 లక్షల ఎల్వోసీ మంజూరు చేయించారు. కాగా, రాజేశ్ కుటుంబ సభ్యులకు మంగళవారం ఎల్వోసీ మంజూరు పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెట్‌పెల్లి సుధాకర్, రంగు మహేశ్, రామకృష్ణ రెడ్డి, క్యాదాసు నవీన్, కూతురు రాజేశ్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

## కురుమ సంఘం అధ్యక్షుడిగా ప్రశాంత్

మెట్‌పల్లి రూరల్, జూన్ 3: మండలంలోని ఆత్మకూర్‌లో కురుమ సంఘం సభ్యులు మంగళవారం సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మొండి ప్రశాంత్, ఉపాధ్యక్షుడిగా మొండి భూమేశ్, కోశాధికారిగా మల్లయ్య ఎన్నికయ్యారు.

## నేడు ఇసుక వేలం

మెట్‌పల్లి రూరల్, జూన్ 3: ఆత్మకూర్ గ్రామంలో సీజ్ చేసిన 142 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకను బుధవారం వేలం పాట నిర్వహించనున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు మధ్యాహ్నం 12 గంటలకు మెట్‌పల్లి నాయబ్ తహసీల్దార్ వద్ద రూ. 10 వేల ధరావతు చెల్లించాలని సూచించారు. అనంతరం గ్రామంలోనే ఇసుక వేలంపాట నిర్వహించనున్నట్లు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములుకు నివాళి

మెట్‌పల్లి, జూన్ 3: పట్టణంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సీనియర్ నాయకుడు కొమిరెడ్డి విజయ్ ఆజాద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంగు గంగాధర్, మాజీ మండలాధ్యక్షుడు ఎండీ రైసొద్దీన్, మల్లాపూర్ మండలాధ్యక్షుడు కటకం గంగారెడ్డి, నాయకులు బోయిన హనుమాండ్లు, పెంట ప్రణయ్ తేజ, పల్లికొండ ప్రవీణ్, న్యాయవాది వెలుముల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.